చైతన్యం

శ్రీ కందుకూరి లింగరాజు

“మీకిచ్చిన ఐదురూపాయల్లోనూ, ఇంకా ఎంత మిగిలిందండీ.”

ఆతను మాట్లాడకుండానే గాగుల్స్‌తీసి అలమారులో పెట్టేడు. బొత్తాములు విప్పుకున్నాడు.

“నూనె అయిపోయింది. కూరలు కొనాలి. కాఫీ పొడెం రేపొద్దున్నకే వస్తుంది...” ఆవిడ ఆగలేదు.

జేబులోంచి చిల్లర డబ్బులు, సిగరెట్టు పెట్టె, అగ్గిపెట్టె బల్లమీద పెట్టేడు. ఆవిడ కంగారుగానే వస్తు డబ్బు లెఖ్ఖపెట్టింది. పదమూడణాలన్నర ఉంది. కొంచెం అనుమానం వస్తే అయనపంట్లాం ‘బేక్ పాకెట్’లో చూచి, ‘నిన్ననిచ్చేను అప్పుడే అంత ఖర్చయిపోయిందా?’

ఆతను మాట్లాడకనే, తువ్వాలు భుజం మీద వేసుకుని సబ్బుబిళ్ళపెట్టె వెతుకులాడేడు.

“కుళాయిదగ్గర ఎవరైనా ఉన్నారేమో చూస్తావా?” అనిమాత్రం అన్నాడు. ఎంచేతనంటే వచ్చే మూడు ఘంటలన్నరలోనూ, నాల్గుఘంటలు ఇంటివారి కోడళ్ళు, మనుమళ్ళు జలకాలాడుతూ ఉంటారు కనుక.

“పదిహేను ఘంటల్లో నాల్గు రూపాయిలు మీ ఖర్చుల క్రింద వినియోగిస్తే సంసారం ఎల్లా నడుస్తుం దనుకున్నారు? ఇంకా జీతాలొచ్చే రోజుకు పది రోజులుందని తెలుసుకదా? ఇల్లా స్నేహితులకు, సిగరెట్లకు, కాఫీ హోటళ్ళకు తగలేస్తే ఎల్లాగ?...”

“రవణమ్మ నువ్వాళ్ళ చూచిరా అమ్మా, నల్లాదగ్గరకు వెళ్ళివచ్చో లేదో” అన్నాడు. అంటున్నప్పుడు కంఠం రుద్ధపోయింది; అవ్యాజమైన అనురాగంలో. ఆ ఐదేళ్ళ అమ్మాయియా, వచ్చీ రాని మాటల్తో కబుర్లు చెపుతుంటే, తన ఆఫీసులో పడ్డ చివాట్లు, ఎండల్లో మాడిన శరీరం, ఇంట్లో భార్య పురాణ శ్రవణాలు అన్నీ కూడా మర్చిపోయేవాడు. అనునయం ఒక్కటే ఆ అమ్మాయి దగ్గర పొందినట్లుగా.

“ఇంతవరకూ నా డబ్బులోంచి పదిహేను రూపాయిలు ఇచ్చేను. ఇంక నాదగ్గర ఏమీ లేదు. రేపు కాఫీపొడెం అర పౌను, నూనె ఈ పది రోజుల్కూ ఓ సవా సేరు కావాలి. నాకేం సంబంధం లేదు. బుర్ర వేడెక్కిపోతోంది ఈ వ్యవహారాల్తో” అంది.

మెల్లిగానే “నువ్వు నీళ్ళు పోసుకున్నావా?” అన్నాడు.

మాట్లాడవే లేదు ఆవిడ.

రమణమ్మ వచ్చి “చిన్నాయన స్నానం చేస్తున్నా”డంది.

“రవణమ్మ! ప్రొద్దున్న మా ఇంటికి రాలేదేం కాఫీ త్రాగడానికి? తమ్ముడు ఏం చేస్తున్నాడు? తమ్ముడికి మామిడిపండు పెట్టేవా?...” ఆ వరసలో ప్రశ్నలు వేసేరు. ఆ అమ్మాయి జవాబులు చెప్పింది.

వంటింట్లో గిన్నెల చప్పుడు మధ్య “ఇల్లా అయితే సంసారం నెగ్గినట్టే. నేను చెయ్యలేను. మావూరు వెళ్ళిపోతే కొన్నాళ్ళయినా మనశ్శాంతి వుంటుంది...” వినిపిస్తూనే వున్నాయి.

దానిమ్మ చెట్టుక్రింద నుంచుంటే పువ్వులు కనిపించేయి. ‘అనర్కలీ’ని అమరంగా చేసి ఆ మొగలాయీ చక్రవర్తులు, ఆదర్శాలయ్యేరు. ప్రేమచిహ్నం అని ప్రపంచాన్ని ఉర్రూత లూగించేరు; ఈనాటికి...

ప్రేమించే పెళ్ళిచేసుకోవాలి అనుకున్న దినాలు జ్ఞాపకంవచ్చి, కళ్ళమ్మట నీళ్ళు తిరిగేయి ఈనాటి స్థితి చూస్తే. ఆనాడే కాదు అప్పటినుండీ తను దిగజారేడు; ఆశయాల్ని అమల్లో పెట్టుకోలేక, కన్నవాళ్ళకు కట్టుబడి.

ఈ ఐదేళ్ళ సంసారంలోనూ, తను ప్రేమించగల్గుతున్నా ననుకున్నాడు. అనురాగంకోసం, ఆదర్శంకోసం, తనెంతో త్యాగం చేసేడు. అభిమానం చంపుకున్నాడు. దాసోహం అన్నాడు కూడాను. అయినా తను ఊహించి, నిర్మించుకున్న ఆశాసౌధాలు తమ్మయిపోయి, ఊసరవిల్లులైర్యేయి.

ఇంక భావిలో తను పునర్జన్మ పొందుతాననుకోవడం కూడా వట్టి హాస్యాస్పదంగా ఉండిపోయింది. ఆశ లేదు. ఆ ఆదర్శాలన్నీ సినీమాల్లో చూచే గ్లేమర్లాగే ఉండిపోయేయి. ఓ నైతికపతనం. ఈ బానిసత్వంలో, ఈ భార్యలదగ్గర, ఈ ప్రపంచకంలో...అదొక్కటే మిగిలింది.

తనెంతవరకూ బాధ్యుడు అని సింహావలోకనం చేసుకుంటే, ఒక్కటే నిలబడుతోంది. తను సంపాదిస్తున్నాడు, ఖర్చుపెట్టుకుంటున్నాడు. సంసారం కోసం. అయినా, ఈ సంపాదన ఆదర్శంను ఎడబాటు చెయ్యడానికే ఎక్కువ ఉపకరిస్తోంది కాని, ఉత్కృష్టత నివ్వడానికి ఒప్పుకోటం లేదు. ఎంచేతనంటే తృప్తి లేకపోవడంవల్ల.

తను బానిసత్వంలో ఓ మెట్టు పైకెక్కిన కొలదీ, ఆమెలో రెండు మెట్లు, నగలు నాణ్యాలకోసం ఆశ ఎక్కువైంది. డబ్బు కావాలి. ఖర్చుకాకుండా దాచగలిగే, చీర మడతల్లో కందిపప్పు డబ్బాల్లో, అల్యూమినం పెట్టెల్లో ఉండే డబ్బు. దాన్ని వెచ్చించి బజార్లో సవరనులు డబ్బు. కంసాలికిచ్చి నగలు చేయించుకుని “నే చేయించుకున్నా మా వూళ్ళో” అని వెన్నెలు విరుచుకునేందుకు పనికి వచ్చే డబ్బు. అది కావాలి.

ఈతృష్ణతో తనెంత దిగజారిపోతోందో అన్న ఆలోచన కూడా పోయింది. అదే దైవం అయిపోవడంతో, భర్త అన్న విచక్షణకూడా పోవడం జరుగుతోంటే, చూడలేని పరిస్థితులు కూడా వచ్చేయి.

“పోనీ విడాకు లిచ్చెయ్యకూడదూ?” అన్నాడు.

చీర కొంగు మొలకు దోపుకుంటూనే “అదొక్కటి దొరికింది ఈ మొగాళ్ళకు. ఎంత చేసినా కృతజ్ఞత అనేద[illegible]దు. ఎప్పుడూ ఇంతే......” అని ఝుమాయించింది.

ప్రక్క ఇంటివారి కోడలు తెల్లబోయి చూస్తూనే నిలబడింది. సిగ్గుబడ్డాడు కుమిలింపులో. తన స్థితి అంతవరకూ వచ్చింది.

కోపంతోనే కృంగిపోతూనే 'రాత్రి పది ఘంటల బండికి పెట్టే అవీ సర్దుకో. కొన్నాళ్ళు దూరంగా ఉండడం ఇద్దరికీ మంచిది' అన్నాడు.

రవణమ్మ అంది 'చిన్నాయన వచ్చేడు. నువ్వు పోవచ్చు' అని.

"అల్లాగేనమ్మా!" అన్నాడు. ఈ సారి ఏడుపు వచ్చింది. కళ్ళు తుడుచుకుంటూనే వెళ్ళేడు కుళాయి దగ్గరకు.

* * *

ఆ రోజు వెళ్ళనే లేదు ఆవిడ.

"నా ఇల్లు ఇది. నేను అస్తమానూ వాళ్ళింటికి, వీళ్ళింటికీ వెళ్ళను. నా ఇష్టం ఒచ్చినపుడు నేను వెళ్తాను. ఈ ఇంట్లో సామాన్లు అవీ నేను కొనుక్కున్నాను..." ఆ వరస లోనే చదివి మూతి ముడుచుకుంది.

తన దృక్పథంలోకి ఆమెను మార్చలేని ప్రశ్నలు సమస్యల క్రిందే తయారైయ్యేయి. ఆవిడ మారదు. తనే మారాలి. ఎల్లా మారాలి అన్నది తనకే తెలియని స్థితిలో పడిపోయేడు.

ఉద్యోగంలో నెలనెలా వచ్చే రెండు వందలుకంటే, ఇంకో ఘంట ఎక్కువ చేస్తాను, ఇంకో క్లర్కు సెక్షను కూడా పుచ్చుకుని గొడ్డులా పనిచేస్తాను అన్నా సర్కారు వారు ఇంకో ఏభై రూపాయలు ఎక్కువ యివ్వరు...పోనీ పైగా ఏమైనా ఒస్తుందేమో ప్రయత్నాలు చెద్దామనుకుంటే ఆ మార్గాలు ఎల్లా వుంటాయో, ఎల్లా రాయబారాలు సల్పాలో తెలియని విషయాలు. అవి నేర్చుకో లేదు, ఇన్నాళ్ళ జీవితంలోనూ. ఇప్పుడు నేర్చుకోవాలేమో అని అనుకున్నా, తను నేర్చుకోలేదు.

ఆ రోజల్లా తండ్రికి ఉత్తరం వ్రాసేడు. ఓ ఐదువందలు పంపమని. లేకపోతే తాను ఏవిధంగా మారుతాడో కూడా తనకే తెలియదని స్పష్టీకరిస్తూ.

నాల్గో రోజువరకు ఎదురు చూచాడు రెండు సార్లు పోస్టు బంట్రోతుని అడిగేడు. వాడు లేదని తలూపుతేనే కోపం వచ్చి, ఒకెట్లి గాం ఇద్దామా అనిపించింది.

అవ్వాళ ఆఫీసు లో కూర్చున్నప్పుడు, ఆ పార్టీ తోటి గుమాస్తా డ్రాయర్లో పది రూపాయల కాగితం పడెయ్యడం, ఆ గుమాస్తా తెల్ల కాగితాలు తీసుకునే మిషతో అది తీసుకోవడం, జేబులో పెట్టుకుంటున్నప్పుడు ఎవరైనా చూస్తున్నారేమో అని కలయచూడడం ఇవన్నీ కన్పడితే, తనూ లంచం పుచ్చుకుంటే బావుంటుందేమో అన్న ఆశ కొంచెం సేపు కదలింది.

ఇంటికి వచ్చేసరికి "ఆవిడ రెడ్డిగారి అమ్మాయి స్కూల్ ఫైనల్ చదువుతోంది. ఇంగ్లీషులో కాస్త లుకసానుగా ఉందట, ప్రవేటు చెప్పడానికి ఎవరైనా దొరికితే పెట్టుకుందామని ఉందట. మీ రెందుకు చెప్పకూడదూ; ఓ పాతికరూపాయ లిస్తారట!" అంది.

ఇంతవరకూ ఆ దృష్టి పోనేలేదు. ఓ విధంగా చూస్తే సమంజసంగానే కన్పించింది. అయినా ఉద్యోగంలో వుండే ఫాయిదా ఇంత నీచానికి ఒడికడతావా అనిపించింది.

"రే ప్పొద్దున్న భిక్షాటనం కూడా చెయ్యమంటావ్" అన్నాడు కోపంలో.

కోపంతోటే ఆవిడా "రేపటికి...ఇవి లేవు, అవి లేవు అని అరడజను వస్తువుల

అన్నం తినడం మానేస్తే ఈ నెలలో చంద్రహారంకూడా చేయించుకోవచ్చేమో!

★ "చైతన్యం" ★

చెప్పింది. పైగా తీసుకురాకపోతే పొయ్యిలో పిల్లి లేవదంటోంది" అంటూ విభాయించింది.

డబ్బుండీకూడా, తను దాచకుని, కేటాయించిన డబ్బు ఉంచుకునీ, ఇల్లాంటి ఖర్చులకు ఎందుకు ఉపయోగించదా అన్న కోపంలోనే పళ్ళు కొరుక్కున్నాడు. అడిగినా ప్రయోజనం లేదని తెలుసు. పైగా తన దగ్గరే ఈనెల ఇన్ని, ఆనెల ఇన్ని, సంవత్సరం క్రితం ఇంత, అని లెఖ్ఖలు చేసి ఓ వందరూపాయలవరకూ బాకీ అన్నట్టు తేలుస్తుంది, తను ఆవిడకి.

చాలాసార్లు డబ్బు ఆమెకు కన్పడనియ్యకుండా దాచుకోవాలనుకున్నాడు. తోండంలేని తన బొక్కపెట్టె ఒక్కటే ఉంది. ఇంకెక్కడ దాచుకోవాలో తెలియలేదు. అసలు జ్ఞానం వచ్చినప్పటినుండీ డబ్బు దాచుకోవాలన్న జిజ్ఞాసే కలగలేదు. అలవాటు కాలేదు. ఇప్పుడు తిట్టుకున్నాడు తన వెర్రివెంగళాయ తనాన్ని. అయినా అది చేతులు కాలినతర్వాత అన్నట్టేఉంది.

బజార్లోకి వెళ్ళి నల్గురైదుగుర్ని అడిగేడు అప్పు. అందరూ తలోరీతిగాను చెప్పేరు. సిగరెట్టు కొట్టువాడు, 'అయ్యా!



తిరుపతిలో తెప్పపై దీపమాలలు

ఫోటో : శ్రీ కె. నారాయణశాస్త్రి, తిరుపతి.

పన్నెండు పెట్టె లయ్యేయి. పైసా లిస్తారా?' అన్నాడు.

నాన్నారి ఉత్తరమూ వచ్చింది "పెద్ద పెద్ద నగలు చేయించుకోవాలన్న మోజే కాని, ఒక్కనాడు మీ అమ్మ నగలు పెట్టుకుందా! ఎప్పుడూ ఇనప్పెట్టెల్లో మూలుగుతూనే, డెడ్ కేపిటల్ అయి పోతున్నాయి..." అని వ్రాసేడు.

తిట్టుకున్నాడు మనసారగానే. ఆ విరక్తిలోనే రెడ్డిగారింటికెళ్ళి, తను ప్రవేటు చెపుతానని, పది రూపాయిలు ఎడ్వాన్సు పుచ్చుకుని, ఇంటికి వచ్చేడు.

సరుకులు అందిపుచ్చుకున్న పుడే "ఎక్కడిదండి డబ్బు! పత్రికవార్లు పంపేరా? మీనాన్నగారు పంపేరా?..."

"ముష్టి అడుక్కుని తెచ్చే. రోజూఇంతేగా! నాజీవనం. ఒక్కనాడైనా వీధిలోకి వెళితే తెలుస్తుంది. తెల్లారిలేస్తే ఎవరు డబ్బులిస్తాడా అని వెతుకులాడ్డంలాగేవుంది. ఒక్కరోజూ ఆలోచించేవా? ఎల్లాంటి ప్రతిఫలంగా, ఈ సుష్టుగా తిండీ, బట్టా, సినీమాలు, నీకు ఇస్తుంటే, నాకు ఏమిమిగుల్తున్నాయో?

నీకు స్వార్థం ఎక్కువైంది. అందులో కళ్లు కామెర్లు కెక్కేయి. ఇంక ప్రపంచకం అంతా పచ్చగా, బంగారమే కనిపిస్తోంది. జీవితాలు కన్పించవు..."

ఆవిడ మాట్లాడనేలేదు. నిజమా అని ఆలోచించాలనుకుంది; కాని కళ్ళపచ్చదనం అడ్డొస్తే "పోనీయ్" అనుకుంది. ఇదివరకన్నవాట్లో ఇదొకటి.

ఆసాయంత్రం బయటకు వెళదామనుకుని డబ్బులు చూచుకుంటుంటే [illegible] రూపాయిలు తక్కువ వచ్చేయి.

"నువ్వు తీసేవా?"

"రెండురూపాయలకట్టెలు, ఓరూపాయి గోధుమలు, చింతపండు తెప్పించే..." అంది.

ఒట్టి అబద్ధం అని తెలుసు. అవి చీర కుడతల్లోకి, పిల్లల్ని పెట్టడానికి వెళ్ళాయని నిర్ధారణే ఏంచేతనంటే, రెండు రోజులక్రితం ఆసరుకులు తనే తెచ్చేడు.

ఆవుక్తిని ఏమనాలో తెలియక బజార్లో పడి రెండాటలు సినీమాలు చూచివచ్చేడు.

* * *

ఆరోజు యాదాలాపంగానే "నీచంద్రహారం బాగుచేయించుకుందుకు ఏ[illegible]ం డబ్బుకావాలేమిటి" అన్నాడు.

"మాచేరూ!..." అన్న స్థాయిలో మొదలెట్టి ఆఖర్కు 'బరువంతలు వుంటే నాల్గు పేటలు అవుతాయి' చేయించుకుంటే కాస్త దిట్టంగానే చేయించుకోవాలి" అంది.

తను ఐదువందలు సంపాదించాలన్నమాట. ఎల్లాగా అన్నది ఇదివరకు ఆలోచించి ఒదలిపెట్టేసేడు. సంపాదించాలి అన్న పట్టుదల పట్టుదలే కాదు గుండెలమీద కుంపటి. కనకదాహంతో కళ్లుమూసుకుపోయిన భార్యకోరకు అన్నదే మిగిలింది.

ఆపట్టుదలకోసం, ఆశకోసం, ఇంకో రెండుట్యూషన్లు, సినిమాలో గుమాస్తాగాను చేరేడు. ఈ సంపాదనలు అన్నీ కల్పితే నెలకు వందపైగా వచ్చేస్తున్నాయనుకుని తృప్తిపడ్డాడు. ఆ కరుకులు ఆ నెలాఖరున పడేసరికి, గబగబా వెళ్లి రెండు వరసలు కొన్నాడు.

ఇంటికివచ్చి తను, ఎక్కడ ఇవి దాచాలా అన్న సమస్యల్లో పడ్డాడు. ఇప్పుడే ఇచ్చేస్తే, తను ఇంక నిద్రపోలేడు. అంచేత నే రహస్యంగా ఆ రెండు తన మంగలిపెట్టిలో పెట్టే నిద్రపోయేడు.

ఒకటో తారీఖు వెళ్ళేసరికి "ఏమండీ రెడ్డిగారు జీతం ఇచ్చేరా?— వాళ్ళమ్మాయి నిన్న మనింటికి వచ్చింది. క్రితం నెలజీతం నాకు తెచ్చి ఇమ్మందామనుకున్నాను..." అంది.

బహుశః నక్షత్రకుడు కూడా ఇంత క్రూరత్వం ఆ మహారాజుమీద చూపించలేడేమో! తను మాట్లాడలేదు.

"మీరు ఏ నెల కా నెల వసూలు చెయ్యాలి లేకపోతే వాళ్ళు ఇవ్వటం కష్టం అయిపోతుంది. మొన్న కంసాలిని అడిగేను. అరకాసు బంగారం అయితే నల్లపూసలు చుట్టించుకోవడం అవుతుంది. ఆ పాతిక తోటి తెప్పిద్దామనుకుంటున్నాను" అంది.

"అన్నం తినడం మానేస్తే, ఈ నెలలో చంద్రహారం కూడా చేయించుకోవచ్చేమో!"

"మీ సిగరెట్లకు వాట్లకు నేనడగనప్పుడు, ఒక్క ఖర్చు నేను చేస్తానంటే, అంత పిసుక్కుంటారెందుకు? ఎన్నాళ్ళు ఈ పసుపు తాడుకు పూసలు గుచ్చుకోమన్నారు..."

ఆ వరసలో వాదన పెరిగిపోయింది. ఒక్క క్షణం ఉండబట్టలేక నే, భుజాన్న ఖండువా వేసుకుని, బజారుకు వెళ్లేడు. చేతినున్న అరకాసు ఉంగరం, పెళ్ళినాడు ఇచ్చింది, కరగించి బంగారం కొన్నానని చెప్పి ఇచ్చేడు.

కరిగేటప్పుడే పోనీ ఓ కాసులో సగం ఇస్తేఏం? అనుకున్నా, మనస్సు మగతనంకు దెబ్బతీస్తోంది. ఆ దాహం పూర్తిగా ఇస్తే నే కాని ఆమెలో తృప్తి, తన గొప్ప నిలబడవనుకునే మానేసేడు.

ఇది జరిగిన రెండురోజుల్లోనూ ఆకాశం మేఘాల్తో నిండి వర్షం కురిసింది. మంచి కూరల్తో పాయసంతో భోజనం పెట్టింది. రాత్రి మల్లెపూలు పెట్టుకుని "అప్పుడే నిద్రపోతున్నారా?" అంది.

"ప్రొద్దున్న వెడతారు, రాత్రి పదింటివరకూ మళ్ళీ రానేరారు... నేను ఒక్కదాన్ని ఇంట్లో వుండడం కష్టంగా వుంటోందండి."

"మీరు తిండిసరిగ్గా తింటంలేదు. చిక్కిపోతున్నారు? ఆఫీసుల్లో పని ఎక్కువైందా" ఫ్లాస్కు ఒకటి కొంటే కాఫీ నేనే పోసిస్తాను కదా? ఆ కాఫీహోటళ్ళకు వెళ్ళడం ఎందుకు?"

ఫ్లాస్కు! ఎనిమిదిరూపాయిలు ఖర్చుపెట్టి కొంటానికి తయారైతే కొనమనదు

మాస్కోలో మేదినోత్సవం

—ఫొటో: టాస్.

★ "చైతన్యం" ★

తీరా సమయాన్కి. "ఎందుకూ మన మాం కెంభుకుందిగా" అంటుందని తెలుసు.

"మాట్లాడరేం ?"

"బంగారపుగని ఎక్కడైనా దొరుకుతుందేమో అని వెతుకుతున్నా దొరికితే నీకు అపాదమస్తకం తొడుగు చేయిద్దామని..." అన్నాడు.

ఒక్కటి తను ఇతరులకు ఇంకా ఎవరెవరికి ఊడిగం చేస్తున్నాడు తెలియకుండా ఉన్నందుకు సంతోషించేడు. అది ఓ విధంగా తేలికనిచ్చింది. తెలిస్తే...తను ఊహించుకోలేడు...

ఆ శ్రావణమాసంలో ఆవిడ వాళ్ళవూరు వెళ్ళింది; ఉన్న కాలంలో నెలకు ఏభై రూపాయిలు తక్కువ కాకుండా పంపించా లన్న ఆశమీదనే.

ఇంటికివచ్చి మంగలిపెట్టె తీసేడు నాల్గు కాసులు తనెంత గొప్పవాడో అనుకున్నాడు. చూచేడు. వాట్లని తడిమేడు... నీరసం వచ్చింది. నిద్రపోయేడు...నిద్ర... సుఖంలోనే ఆశతో కలల్లో అవి అరసంచుడు అయినట్లు,...అల్లా......

* * *

ఆ నెలాఖరుకు నాలుగు, ఆరుగా మారడంతో ఆనందం ఎక్కువైంది. వాట్లని ముట్టుకున్నప్పుడు శరీరం పులకరెత్తేది. ఒకొక్కసారి తను భార్య చెప్పడంలో జీవితసత్యం ఉండిపోయిందేమో అనుకునేవాడు. 'నిజమే డబ్బు' బంగారం సంపాదించి తనూ గొప్పవాడు అని నలుగురూ అనుకునేట్లు చేసుకుంటే......"

ఎంతో చక్కగా ఆశ మొలకలెత్తింది. "భలా నావారు లక్షాధికారి..." అనుకుంటే మేఖాలమీద శరీరం ఉరుకువేసింది. సంపాదించాలి. గణించాలి...ఇవి తారకనామం అయిపోయేయి...

ఉదయంకూడా ఖాళీయే గదా అని ఇంకో ఇంటర్మీడియట్ అబ్బాయికి ప్రవేటుకు ఒప్పుకున్నాడు. సిగరెట్లు అంత ఖరీదు వెందుకని, పెట్టె రెండణాల రకంలోకి దిగేడు...ఉదయం కాఫీ ఎందుకని ఆ పావుశేరు పాలు కొనకుండానే త్రాగేవాడు. పూర్తిగా నలభైరూపాయిలెందుకు హోటలుకని, ఇంట్లో అత్తెసరు వేసుకుని ఆవకాయతోనే తినేవాడు......

నెల్లాళ్ళు తిరిగేసరికి, శరీరంలో పటుత్వాలు తప్పేట్లుఉన్నా, ఆకలి బలహీనతా వచ్చి, కళ్లుమగతక్రమ్మినా, ఆ సవరనులను తీసి ఒకటి...రెండూ...తొమ్మిది...పదీ.. లెఖ్ఖపెట్టేసరికి, జీవితంలో, ఈ ప్రపంచాన్ని జయించేననే అనుకుని తృప్తి, మరుపు కల్గించుకునేవాడు. తను సంపాదిస్తున్నాడు. అని ప్రపంచాన్కి చాటాలన్న పట్టుదల...బానిసత్వం...ఆ బంగారం చూచేసరికి ఏర్పడే కళ్ళమైకం అతన్ని ఆవరించింది. భార్య మాటలకంటె, తన క్రియాత్వం ఇప్పుడు గొప్పదేమో అనుకున్నాడు.

శరీరం ఎప్పుడైనా కాలిపోయేదే...కాని బంగారం కాదు అన్న విపరీత తత్వం అలవడిపోయింది.

ఆ మూడు నెలలు జరిగేసరికి అటు పదిహేను అంకెలుగా అవి చేరడం, ఇటు తను ఎముకల ప్రోగు అవడంతోటి ప్రపంచం పతనమైంది. ఆ రోజుల్లో అనేకమంది స్నేహితులదగ్గర హేళనకు పాత్రమయ్యేడు. ఇంత పీనాసితనంతో, ఆఖర్కు కాఫీయేనా త్రాగకుండా గడుపుతున్నందుకు. అన్నిట్లకీ నవ్వేడు. జీవంలేని నవ్వుల్లో కాసుల గలగల వినిపించేది.

ఇంత విలువగల బంగారం తను ఇంట్లో దాస్తే, తను లేనప్పుడు ఎవరైనా దొంగిలిస్తారేమో అన్న భయంతో మొలలోనే కట్టుకునేవాడు. అవి దగ్గరగావుంటే, తనకి ఆలోచన వచ్చినప్పుడల్లా ఓసారి స్పర్శానుసుఖం అనుభవించేవాడు.

ఆ ఉదయం మామూలుగానే ప్రవేటు చెప్పేడు. విద్యార్థి "మీ ఎస్సేలు బట్టీపట్టి వ్రాస్తే, క్లాసుకు ఫస్టువచ్చేనండి...నోట్సు ఎందుకు వ్రాయకూడదూ!" అంటూనే "ఇంకో ఇద్దరు వున్నారండీ వాళ్ళకూడా .."

ఆశ మొలకలెత్తింది. ఇంకో రెండుసవరసలు వస్తాయన్న ఆశ ... ఒప్పుకుందామా అన్న పిపాస..."రేపు చెపుతా..."

ఆఫీసులో సాయంకాలంవరకూ పని చేసేడు. కళ్లు తిరుగుతున్నాయని కుర్చీలో కూలబడిపోయాడు. ...నీరసం...నరనరాలు తోడేసేటట్లు...

అంతే...

* * *

కళ్ళు తెరిచేటప్పటికి ఇంట్లో మంచం మీద పండుకుని ఉన్నాడు. తలపోటు ఒళ్ళునెప్పులు తీపిగా విజృంభించేయి...

క్షణికం...మొలలో లోపలగా, తడిమేడు...ఉన్నాయి...

"ఏమండీ! తెలివి వచ్చిందా?" ఆవిడ.

తెల్లబోయాడు...కళ్ళు మూసుకునే ఆలోచించేడు. తను ఎన్ని రోజులు...కేలండరులో మూడు రోజులు జరిగేయి...

ఏమైంది?

"ఆఫీసులో ఒళ్లు తెలియకుండా పడిపోయేరుట. టెలిగ్రాం ఇచ్చేరు......మూడు రోజులనుండి కన్నైనా విప్పలేదు. ప్రేలిపోయే జ్వరం...డాక్టరు అన్నాడు...... సరైన పోషణలేక శరీరం తిరగబడిందని..."

కళ్లు పచ్చబడ్డాయి...చూడలేక మూసుకున్నాడు.

"నువ్వు వచ్చేవా!...నాకోసం..."

"నాకోసం...ఏమిటండీ?..." ఆదుర్దా పడింది.

మొలలో చూపించేడు...ఆమె...విప్పింది...పదిహేను సవరనులు...

తెరవలేని కళ్ళల్లోంచి చిలిపిగా చూచేడు...కృతజ్ఞతకోసం...

ఆమె లెఖ్ఖపెట్టింది. క్షణికం మొఖంలో రక్తం లేదట్టే. ఆయనవైపు చూచింది. వెనక్కు తిరిగిన నెలల్ని ఒకటీ తర్వాత

జలుబులు శైత్యం

జలుబులు శైత్యం. దగ్గుతో గొంతు పుండు. ఇన్ఫ్లుయెంజా, బ్రాంకైటిస్, ఇతర బాధలు వచ్చినప్పుడే పెప్సును సేవించండి. పెప్సును చప్పరించు నపుడు క్రిమి విధ్వంసకరమైన ఔషధశాలాలు రొమ్ము. శ్వాస కోశాంతర్భాగంలో ప్రవేశిస్తున్నట్లు మీకే తెలియును. పెప్స్ క్రిములను సంహరించి, వాపులను తగ్గించును మీకు శీఘ్ర ఆరోగ్యమును కలిగిస్తాయి. పెప్సునే వైద్యులు సిఫారసు చేస్తారు.

పెప్స్ సేవించండి.

PEPS

క్రిమి సంహారకరమైన గొంతు, రొమ్ము బిళ్లలు.

మద్రాసు సోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ, పార్కు టౌన్, మద్రాసు-3.

ఒకటి...అందులో...తను చేసిన ఘన కార్యాలు...

ఎందుకూ ఈ బంగారం ఇప్పుడు! ఆయన వుంటేనే గాక! అనిపించింది. తల ఎత్తుకోలేక పోయింది. కళ్ళమ్మట నీళ్లు కరిగేయి. తను ఓ బ్రహ్మరాక్షసి అనుకుంది... "శరీరం కాల్చి సంపాదించే..." ప్రతి క్షణంలో దాని కృతజ్ఞతకు దెబ్బ తిని... సొమ్మసిల్లి పోయేడు. గ్లూకోసు నీళ్లు చెంచాతో పోస్తుంటే ఆతని హృదయం మీద కన్నీళ్ళ చినుకులు పడ్డాయి.

(56 వ పేజీ చూడండి)

ఋతు, కాల, భావానుగుణంగా రాగాల సృష్టియే భారతీయ గానకళావైశిష్ట్యం: ప్రతి రాగం ఒకభావాన్ని, ఒకకాలాన్ని స్ఫురింపజేస్తుంది. రాగాలకాలం భావస్ఫురణలకు అనుగుణంగా రూపొందించబడిన చిత్రాలు యుగయుగాలనుంచి ప్రచారంలోవున్నవి. అకాల రాగాలాపన గానమాధుర్యాన్ని నశింపజేస్తుంది.

తేనీరు

రాత్రింబగళ్లలో ఎప్పుడైనా, ఎలాంటి స్థితిలో వున్నా, తేనీరు ఉత్తేజం కలిగిస్తుంది.

భైరవి

పై చిత్రం సాంప్రదాయసిద్ధమగు భైరవి రాగ భావ ప్రకటన. తన నాథుడగు శివుని సమాగమమునకు తపించుచున్న పార్వతి స్థితినను సరించి నిర్మించిన ఉషస్సమయ గ్రామ్య సంగీతమది. కాని, సమాగమము నిశ్చితమని తెలిసి, అణచి యుంచిన ఉత్సాహమే ఈ రాగంలో స్ఫురించే భావం.

సెంట్రల్ టీ బోర్డు వారిచే ప్రచురింపబడెను.

CTB 104

★ మార్కుల వేట ★

(37-వ పేజీ తరువాయి)

న్నారు.' అన్నారు మాష్టరుగారు.

"ఆ...ఆ" అంటూ ఆ ప్రయత్నం తప్ప ఏమీ చెయ్యడం లేదు.

హెడ్ మాష్టరు గారి పని మహా విషమంలో పడ్డది. అవతల స్కూలుకు టైమ్ అవుతోంది. ఇవతల ఈ బ్రాహ్మడు అపుపోసన పట్టడు. ఆయన అపుపోసన పట్టకుండా తను అపుపోసన పట్టకూడదు. సంగతేమిటో తెలీటల్లేదు—

'కానివ్వండి. ఏమైనా కావాలంటే అడగండి' అన్నారు మాష్టరుగారు, క్రొత్త ఆవకాయిలాంటిది ఏమైనా కావాలేమోనని.

ఇంక బిగిస్తే అసలు సంగతి విపమిస్తుందేమోనని 'మీరు నాకొక సహాయం చేయాలి చేస్తానంటే చెప్తాను' అని చల్లగా అన్నాడు అవధాన్లు.

'అదేమిటో చెప్పండి వీలైతే చేస్తాను' అన్నారు మాష్టరుగారు.

'మీరు చేస్తానని మాట యివ్వండి. మీ చేతిలో వున్న పనే. అపుపోసన పడతాను'

'సరే సంగతేమిటో చెప్పం'డన్నారు మాష్టరుగారు.

ఇంక చల్లగా మొదలెట్టాడు అవధాన్లుగారు తన కొడుకు పరీక్షకు కూర్చున్నట్లు, లెక్కల్లో మార్కులు వెయ్యకపోతే పాస్ అవనట్లు కాన వెయ్యవలసిందనీ. ఈ పని తప్పక చెయ్యవలసినదనీ లేకపోతే విస్తరిముందునుంచి లేచి పోతానని - హెడ్ మాష్టరు గారి మనస్తత్వం మీద దెబ్బకొట్టాడు.

హెడ్ మాష్టరుగారు నిశ్చేష్టుడయ్యాడు. ఇల్లాంటి పని తన యిన్నేళ్ల సర్వీసులో ఎప్పుడూ చెయ్యలేదు. చివరకు డి. యి. ఒ. గారొచ్చినా వీల్లేదని పంపేశాడు. కాని యిప్పుడీ బ్రాహ్మడు అపుపోసన పట్టకుండా కూర్చున్నాడు. ఆలోచించి చివరకు 'సరే' నసక తప్పలేదు.

అప్పటికీ అవధాన్లగారికి అనుమానంగానే వుంది మార్కులు వేస్తాడో వెయ్యడోనని. ఈ అనకాశం జారిపడుస్తే మళ్ళీ భోజనానికి వుంటానన్నా వద్దంటాడు. యింక ఏవిధంగాను పనిసాధించలేడు తను.

"మీరు సరే"నంటే గాదు; తమరు నాయెదట మార్కులు వేస్తేనే నాకు సంతృప్తి" అని బిగిసి కూర్చున్నాడు అవధాన్లు.

'వేస్తాను మీరు అపుపోసన పట్టండి' అని హెడ్మాష్టరు.

'అయ్యా' తమరలా అంటే గాదు. నా ఆదుర్దా మీకేం తెలుస్తుంది చెప్పండి. ఇంకా మీరు అపుపోసన పట్టలేదు కాబట్టి పేపరు తీసుకువచ్చి మార్కులు వేసెయండి. మీకు తృప్తితీరా భోజనం చేస్తాను' అన్నారు అవధాన్లుగారు.

ఇంక మాష్టరుగారికి తప్పలేదు. వెళ్లి పేపరు తీసుకువచ్చి పాస్ మార్కులు వేసేశారు పేపరేమీ దిద్దకుండానే. 'ఇంక కానివ్వండి' అన్నారు మాష్టరుగారు. 'నెయ్యి పట్టుకురామ్మా' అంటూనే పుపక్రమించారు అవధాన్లు భోజనానికి. ★

గొళ్లెంలేని తలుపులు

పోతోంటే, నీరవంగా నిలబడి పోయిన దిక్కు చూస్తూ గుటకలు మింగుతున్నాడు. వచ్చిన నేది వచ్చినట్టే వెళ్ళిపోయింది. తాయారమ్మ బయటికొచ్చి చూస్తూ, "అయిపోలేదా?" అంది—

"అయిపోనాది. కట్టూరితమైతే ఏటి కెదురీద వత్తాద" అన్నాడు—

కళ్ళల్లోంచి నీటిబిందువు వెచ్చగా మరిగి, మలినమైన అతని చేతిమీద రాలింది— ★

"చైతన్యం"

(25 వ పేజీ తరువాయి)

"నిక్క ఉపకారం చేయించుకో."

ఇక గానే కనుమలిపాయి.... ..బాధ్యతు సంగం ..తెరాస్తతి రెండు నెలలవరకూ అతను తిరగలేకపోయాడు. ఇప్పుడు...మూడు నవరసాలు ఫీజు, ఇంటి మూడు మందు...మిగిలినది..... శరీరంమీద జీవితాంతం కాల్చిన గాతలు, సహాయం నివ్వడానికి......నిల్చున్నాయి.. ప్రపంచకంలో శిక్షాస్మృతి జీవితం, ఏదైనా సుఖం అనుకునే మనసు నుపడింది.

ఇప్పటివరకూ అతనికి వచ్చినట్లు చూస్తూం గాలిస్తే లేదు...సంగ్రహం ఫలమాయింది నేటికి.

రవణమ్మ ఆలోచిస్తోంది "నరం నుంచిగా రాదా?" అని రోజూ కన్న...రవణమ్మ కళ్ళలోకి చూసి కన్నీళ్ళు కార్చేవాడు... ★

కౌంట్ ఆఫ్
మాంట్ క్రిస్టో
ఒకొక్క భాగం
వెల రూ 3-8-0
పోస్టేజీఖర్చులు ప్రత్యేకము.
ఆంధ్ర గ్రంథమాల-మద్రాసు-1.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras